బుధ వారం
24-05-2023
సంపుటి - 08,
సంచిక - 316
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం





- కొనసాగుతున్న అన్నదాతల ఆందోళన
- ధాన్యం కొనుగోళ్ల కోసం రోడ్డెక్కిన రైతులు

**హైదరాబాద్,మే23(సమసమాజం):** ధాన్యం కొనుగోలు చేయడం లేదని పలు జిల్లాల్లో రైతులు ఆందోళన కొనసాగిస్తున్నారు. మిల్లర్ల దోపిడీపై ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు రోడ్డెక్కారు. చందుర్తి మండలం మూడపల్లి వద్ద, వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు రైతులకు నచ్చే ప్రయత్నం చేసిన కలెక్టర్ రావాలంటూ రోడ్డుపై బైఠాయించారు.ఇప్పటికే ప్రకృతి శాపం వలన నష్టపోయామని, మళ్ళీ ప్రభుత్వం రైతులను ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మరోవైపు బోయిన్పల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలని రైతులు బోయిన్పల్లి చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు.అధికారులు లారీల కొరత సాకు పేరుతో వారం రోజులుగా ధాన్యం కొనుగోలు నిలిపివేశారని, అలాగే క్వింటాలకు తరుగు పేరిట ఐదు కిలోలు కట్ చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయలని రైతులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దౌల్తాబాద్ రామా 2వ పేజీలో...

## సివిల్ సర్వీసెస్ ఫలితాల విడుదల

- అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు
- తెలుగమ్మాయికి మూడో ర్యాంక్
- సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు



**న్యూఢిల్లీ,మే23(సమసమాజం):** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ తుది ఫలితాలను యూని యన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ మే 23న విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఫలితాలను చూసుకోవచ్చు. దేశవ్యాప్తంగా మొత్తం 933 మంది అభ్యర్థులు యూపీఎస్సీ ఎంపికచే సింది. కేటగిరీలవారీగా జనరల్-345, ఈడబ్ల్యూఎస్-99, ఓబీసీ- 263, ఎస్సీ-154, ఎస్టీ-72 మంది అభ్య ర్థులు ఎంపికయ్యారు. ఇక సర్వీసులవారీగా చూస్తే.. ఐఏఎస్‌కు 180 మంది, ఐఎఫ్ ఎస్-38 మంది, ఐపీఎస్-200 మంది, సెంట్రల్ సర్వీసెస్-ఎ-473 మంది, గ్రూప్ -బి సర్వీసులకు 131 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. సివిల్ సర్వీ 2వ పేజీలో...

## పంచాయతీలకు రూ.1190 కోట్లు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్‌లు



**హైదరాబాద్,మే23(సమసమాజం):** గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్ల నిధులను విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక మంత్రి హరీశ్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో భేటీ అయ్యారు. ఈ రోజు ఇద్దరు మంత్రులు సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో వివిధ పనులకు సంబంధించి నిధుల విడుదలపై చర్చించారు. రూ.1190 కోట్లను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని ఆదేశించారు. కాగా ఈ నిధులను విడుదల చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నిధులు విడుదల కావడంతో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగున్నాయి. ఇదిలాఉండగా సర్పంచ్ ల సంఘం ప్రతినిధులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెకల్లి దయాకర్ రావుని హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిధుల విడుదలతో సర్పంచ్ లలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ తోపాటు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీశ్ రావులకు వారు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు, మాట తప్పకుండా, అందరి శ్రేయోభిలాషిగా ఆలోచిస్తున్నారని.. అందుకే పల్లెల్లో ప్రగతిని దృష్టిలో పెట్టుకుని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, నిధులు విడుదల చేస్తూ అభివృద్ధిని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని చెప్పారు.

## రాహుల్ ట్రక్కు ప్రయాణం

### సమస్యలు తెలుసుకునేందుకే అన్న కాంగ్రెస్





న్యూఢిల్లీ,మే23(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాజాగా ఓ భారీ ట్రక్కులో ప్రయాణించారు. ఢిల్లీ నుంచి చండీగఢ్ బయలుదేరిన ఆయన.. సోమవారం రాత్రి హరియాణా లోని అంబాలా నుంచి చండీగఢ్ వరకు ట్రక్కులో ప్రయాణం చేశారు. ఘరాత్రిపూట ప్రయాణ సమయంలో భారీ వాహనాల డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు రాహుల్ ఇలా ట్రక్కులో ప్రయాణం చేసినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. కాగా, అధికారిక కార్యక్రమాలు లేనందున, రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ఉన్న సిమ్లాకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

## తొలగించిన ఆర్టిజన్లకు తిరిగి ఉద్యోగాలు

### మంత్రిజగదీశ్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మే23(ఆర్ఎన్ఎ): విధుల నుంచి ప్రభుత్వం తొలగించిన ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ అబ్దుల్లా బలాల, ఆర్టిజన్ సంఘాల ప్రతినిధులు మంత్రిని, ట్రాన్స్‌కో, జెన్‌కో ఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డితో కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాస్తవానికి ఔట్ సోర్సింగ్ పేరుతో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టిజన్లను దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో క్రమబద్ధీకరిం చారని గుర్తు చేశారు. ఇటీవల సమ్మె పేరుతో విధులకు గైర్హాజరైన 196మంది ఆర్టిజన్ లను మానవీయ కోణంలోనే తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అదే సమయలో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకూడదని మంత్రి ఆర్టిజన్ సంఘాల ప్రతినిధులకు సూచించారు. పునరావృతం అయితే ఉపెక్షింది లేదని ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు హెచ్చరించారు.

## కావాలనుకుంటే సీఎంను అవుతా

### పుట్టినరోజు వేడుకల్లో కోమటిరెడ్డి వ్యాఖ్య



**నల్లగొండ, మే 23 (సమసమాజం):** తనను అందరూ పదేపదే సీఎం, సీఎం అని అనొద్దని.. గతంలో మంత్రి పదవినే వదిలేసిన తనకు ఏ పదవీ ముఖ్యం కాదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తనకు ప్రజలే ముఖ్యం అని, ప్రజల కోసం చావడానికైనా, చంపడానికైనా సిద్ధమే అని అన్నారు. ఐదుసార్లు 2వ పేజీలో...

### బ్రాహ్మణ వెల్లెంల తన చిరకాల కోరిక: కోమటిరెడ్డి

**నల్లగొండ,మే23(సమసమాజం):** రైతుల చిరకాల కోరిక బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్ట్ అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బ్రాహ్మణవెల్లంల 80 శాతం కాంగ్రెస్ పూర్తి చేస్తే.. మిగిలిన 20 శాతం బిఆర్ఎస్ పూర్తి చేస్తోందన్నారు. బ్రాహ్మణవెల్లంల ప్రా జెక్ట్ ఎవరి ఘనతో ప్రజలకు తెలుసన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్‌పై అసెంబ్లీలో రాజగో పాల్‌రెడ్డి మాట్లాడినా స్పందన లేదని చెప్పా రు. ఇప్పటికైనా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ను కోరుతున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 70-80 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు 70 సీట్లు రాక పోతే రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. ఈనెల 26న ముఖ్య నేతలతో రాహుల్ గాంధీ, ఖర్గే సమావేశం ఉంటుందని తెలి పారు. తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితిపై చర్చిస్తామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల వాతావరణం ఉందన్నారు.

## మనదంతా వసుధైక కుటుంబ నినాదం



- ఒకే భూమి..ఒకటే ఆరోగ్యంతో ముందుకు సాగాం
- ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారత్‌ది
- బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ పురోగతి
- భారత్‌లోని ఫిన్‌టెక్ విప్లవాన్ని ప్రపంచమంతా చూస్తోంది
- ప్రవాస భారతీయల సమావేశంలో ప్రధాని మోడీ

**సిడ్నీ,మే23(సమసమాజం):** ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి లాంటిదని, ప్రపంచ మేలు కోసం కూడా భారత్ కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. 'వసుదైక కుటుంబం' అన్నది భారత్ నినాదమని, మొత్తం ప్రపంచాన్ని ఒక కుటుంబంలా చూస్తున్నామని స్పష్టం చేశారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో 150 దేశాలకు వ్యాక్సిన్లు అందజేయడం గర్వంగా ఉందని మోదీ అన్నారు. పాల ఉత్పత్తిలో భారత్ నెం.1 గా విస్తరించిందని, ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత బలపడిందన్నారు. గత 9 ఏళ్లలో 500 మిలియన్ బ్యాంక్ ఖాతాలు తెరిచామన్న మోదీ.. భారత్‌లో నైపుణ్యానికి కొదవలేదన్నారు. భారత్‌లోని ఫిన్‌టెక్ విప్లవాన్ని ప్రపంచమంతా చూస్తోందని ప్రవాస భారతీయులకు వివరించారు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా..భారతదేశం స్పందిస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ 2వ పేజీలో...

## నటి డింపుల్ హయతి దురుసు ప్రవర్తన

### ఫిర్యాదుతో కేసు నమోదో చేసి నోటీసులు



**హైదరాబాద్,మే23(సమసమాజం):** ఐపీఎస్ అధికారికి చెందిన కారును ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతోపాటు పార్కింగ్ స్థలంలో అడ్డంకులు కలిగిస్తున్న టాలీవుడ్ హీరోయిన్‌తోపాటు ఆమె స్నేహితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ హుడా ఎన్‌క్లేవ్‌లో ఉన్న ఎస్‌కేఆర్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న ఐపీఎస్ అధికారి నగర ట్రాఫిక్ విభాగంలో డీసీపీగా పనిచేస్తున్నారు. అదే అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్ నంబర్ సీ (2)లో టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయతీ తన స్నేహితుడు విక్టర్ డేవిడ్‌తో కలిసి నివాసం ఉంటున్నారు. భవనానికి చెందిన పార్కింగ్ స్థలంలో పార్క్ చేసిన డీసీపీకి చెందిన అధికారిక వాహనానికి అడ్డుగా డింపుల్ హయతీ, విక్టర్ డేవిడ్‌లు తమ బీఎండబ్ల్యూ కారును పెట్టడంతోపాటు అకారణంగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న కానిస్టేబుల్ ఎం.చేతన్ కుమార్‌తో వాగ్వాదానికి దిగుతుంటారు. తమ కారును తీసేందుకు వీలుగా కారు పార్క్ చేసుకోవాలని చెప్పినా వినిపించుకోకుండా పలుమార్లు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 14న రాత్రి పార్క్ చేసిన డీసీపీ అధికారిక వాహనంను డింపుల్ హయతీ ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టింది. అంతటితో ఆగకుండా కారుకు ఇతర వాహనాలు తగలకుండా జాగ్రత్త కోసం పెట్టిన కోన్స్‌ను, డీసీపీ 2వ పేజీలో...

## మిల్లర్లలో ప్రభుత్వం కుమ్మక్కు

- ధాన్యం కొనుగోళ్లపై మిల్లర్ తీరు దారుణం
- మండిపడ్డ బిఎస్పీ నేత ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్,మే23(సమసమాజం):** ధాన్యం కొనుగులో విషయంలో రైస్ మిల్లర్లతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కొనుగోళ్లలో జరగుతున్న జాప్యం, మిల్లర్ల కొర్రీలు చూస్తుంటే ఇది అర్థం అవుతోందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు మిల్లర్ల చేతిలో మోసపోయి, దళారులకు చౌకగా పంట అమ్ముకొని మోసపోతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ చెప్పే బంగారు తెలంగాణలో రైతులకు చివరకు మిగిలింది ఇదేనా అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ప్రశ్నించారు కేసీఆర్ కు కాంట్రాక్టులు, కమిషన్లు తప్ప ప్రజా సమస్యలు రైతుల కష్టాలు ఏమాత్రం పట్టవని విమర్శించారు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్. యాసంగి వరి ధాన్యాన్ని కొనేదాక రైతుల పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వమే ఐకెపి కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రోడెక్కి ఆందోళనలు చేస్తున్నారు. కొందరు తడిసిన ధాన్యం అమ్ముకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నారు.

# సంపాదకీయం

## పార్లమెంట్ భవనం..ప్రారంభోత్సవ రచ్చ !

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగ లో తోక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో..రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారంలో ఉన్నది అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాల తో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజా మోడీపై విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. ఆయన ఈ నేల 28న ప్రారంభించబోయే పార్లమెంట్ కొత్త భవనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానం అందలేద న్నది ప్రధాన కారణంగా విపక్షాలు ఎత్తి చూపుతున్నాయి. పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి పూనుకున్న వేళ ప్రధాని మోడీ ఎలా ప్రారంభిస్తారని, ఈ భవనాన్ని తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రారంభింపచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మోడీ చర్య రాష్ట్రపతిని జాతీయోద్యమ నేతలను అవమానించినట్టే అని ప్రతిపక్షాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. మోడీ చర్యను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. నిజానికి రాష్ట్రపతి ప్రారంభించి ఉంటే బాగుండేది. లేదా ఎవరైనా పాతతరం స్వాతంత్ర సమరయోధులతో చేయించినా బాగుండేది. ఇటీవల తెలంగాణలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ, అంబేద్కర్ సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగానూ గవర్నర్‌కు ఆహ్వానం అందలేదు. అప్పుడూ విమర్శలు వచ్చాయి. దీనిని అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కానీ, సిఎం కెసిఆర్ కానీ పట్టించుకోలేదు. నిజానికి అధికారంలో ఉన్నవారు తమ చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానీకి స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. ఇప్పటికీ ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. భారత స్వాతంత్యోద్యమంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ 140వ జన్మదినమైన మే 28వ తేదీ భారత పార్లమెంట్ నూతన భవనాన్ని, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారని లెఫ్ట్‌తో పాటు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలా అని మోడీ చెప్పివుంటే ఆరోపణలు చేయవచ్చు. మే 28 దివంగత నేత ఎన్టీర్ జయంతి కూడా ఉంది. అలాగని ఆరోపణలు చేస్తున్నామా అని ఆలోచన చేయాలి. కేంద్రం చర్య భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. అయితే ప్రధానితో ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలనే నిర్ణయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీసుకున్నారు. పార్లమెంటుకు సంబంధించి నిర్ణయాలు స్పీకర్ ఆదేశాలతో జరుగుతాయి. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించా ల్సిందిగా రాష్ట్రపతిని కోరివుంటే బాగుండేదని కాంగ్రెస్ సహా విపక్షాలు కోరుకోవడంలో తప్పు లేదు. ప్రధాని కాకుండా రాష్ట్రపతే ఈ భవనాన్ని ప్రారంభించాలని అంటున్నారు. విపక్షాలన్నీ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాయి. అసలు రాష్ట్రపతికి ఆహ్వానమే పంపకపోవడాన్ని తప్పు పట్టారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారనీ, దానికి గుర్తుగా ఆ తేదీన పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తే బాగుండేదని మరికొందరి వాదనగా ఉంది. అలాకాకుండా సావర్కర్ జయంతి రోజు నాడు భవనాన్ని ప్రారంభించడమంటే, స్వాతంత్ర్య సమరయోధులందరినీ అవమానించినట్టేనని లెఫ్ట్ నేతలు అభిప్రాయ డుతున్నారు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు.పార్లమెంట్ నూతన భవన నిర్మాణానికి 2020 డిసెంబర్‌లో భూమిపూజ చేసింది కూడా ప్రధాని మోడీనే. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో ఆ పని చేయించి ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు అప్పుడే వ్యక్తం అయ్యాయి. ప్రధాని కార్యాలయానికి పార్లమెంట్ నిర్వహణ, పనితీరుతో ఎలాంటి సంబంధం ఉండదు. ప్రధాని కేవలం మంత్రిమండలికి నేతృత్వం వహిస్తారు. ఆయనకు పార్లమెంటులో ప్రత్యేకంగా ఎలాంటి హోదా ఉండదు. అలాంటప్పుడు మోడీ ఈ భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. నిజానికి పార్లమెంట్ ప్రారంభం ఒక్కటే విమర్శించదగ్గ అంశం కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్చీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. భయం ఉండేది. కానీ అలా జరగలేదన్నది సత్యం.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)యంపేట్ రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు. ధాన్యం తూకం వేయడం లేదని, హమాలీల కొరత తీవ్రంగా ఉందని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి లారీలు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ బీఆర్ఎస్ నేత, పీఏసీఎస్ చైర్మన్ గోలి రత్నాకర్ ఇంటిముందు రైతులు ఆందోళనకు దిగారు. ధాన్యం కొనుగోలు నిలిపివేశారని చైర్మన్ నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు మొక్కట్రావ్ పేట్ గ్రామ రైతులు. సుమారు రెండు గంటల పాటు చైర్మన్ తో రైతులు వాగ్వాదం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం బస్తాలు ఉండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు. అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని చైర్మన్ తో గొడవకు దిగారు. వెంటనే ఆయన సివిల్ సప్లై అధికారులకు ఫోన్ చేసి..మీ నిర్వాకం వల్ల మేము మాటలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, చైర్మన్ రత్నాకర్ రావు మంత్రి కొప్పుల ఈశ్వర్ అనుచరుడని తెలుస్తోంది.

### నటి డింపుల్ హయతి

# దురుసు ప్రవర్తన

(మొదటి పేజీ తరువాయి)కారును కాలితో తన్నుతూ వీరంగం సృష్టించింది.ఇదేంటని ప్రశ్నించిన కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించింది. దీంతో కానిస్టేబుల్ చేతన్ కుమార్ మూడురోజుల కిందట జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డింపుల్ హయతీతోపాటు ఆమె స్నేహితుడు విక్టర్ డేవిడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు.. సోమవారం హీరోయిన్ డింపుల్ హయతీ, విక్టర్ డేవిడ్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సీఆర్‌పీసీ 41(ఏ) కింద నోటీసులు ఇచ్చి పంపించారు.

# కావాలనుకుంటే సిఎంను అవుతా

(మొదటి పేజీ తరువాయి)గెలిపించినా ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు వద్ద కృష్ణా జలాలకు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూజలు చేశారు. ఇది ఆయనకు 60వ పుట్టినరోజు. దాదాపు 500 కార్ల భారీ కాన్వాయ్‌తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన అనుచరులతో కలిసి బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం అనుకుంటే తాను అవుతానని, మీరు సీఎం.. సీఎం అంటే అంతా కలిసి ఎమ్మెల్యే తరహాలోనే ఓడిస్తారని అన్నారు. వచ్చే వారం పది రోజుల్లో నల్గొండలో ప్రియాంక గాంధీ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. తాను సీఎం పదవి కోసం పాకులాడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీఎం ఎవరనేది అధిష్ఠానమే నిర్ణయిస్తుందని చెప్పారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ తీరుతో ప్రజలు విసిగిపోయారని అన్నారు.

## సివిల్ సర్వీసెస్ ఫలితాల విడుదల

(మొదటి పేజీ తరువాయి)సెస్ ఫలితాల్లో అమ్మాయిలు మరోసారి సత్తాచాటారు. మొదటి నాలుగు ర్యాంకులను అమ్మాయిలే సాధించడం విశేషం. వీరిలో ఇషితా కిశోర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో మెరవగా.. గరిమ లోహియా, ఉమా హారతి ఎన్. స్మృతి మిశ్రా తర్వాతి నాలుగు ర్యాంకుల్లో నిలిచి సత్తాచాటారు. సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు అదరగొట్టారు. వీరిలో జీవీఎస్ పవన్ దత్తా 22 ర్యాంకుతో మెరవగా.. శాఖమూరి శ్రీసాయి అర్షిత్ 40వ ర్యాంకు, ఆవుల సాయికృష్ణ 94వ ర్యాంకు, అనుగు శివమారుతీరెడ్డి 132వ ర్యాంకు, రాళ్లపల్లి వసంతకుమార్ 157వ ర్యాంకు, కమతం మహేశ్ కుమార్ 200వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డి 217వ ర్యాంకు, బొల్లం ఉమామహేశ్వర్ రెడ్డి 270వ ర్యాంకు, చల్లా కల్యాణి 285వ ర్యాంకు, పాలువాయి విష్ణువర్ధన్ రెడ్డి 292వ ర్యాంకు, గ్రంథె సాయికృష్ణ 293వ ర్యాంకు, వీరగంధం లక్ష్మి సుజిత 311వ ర్యాంకు, ఎన్. చేతనారెడ్డి 346వ ర్యాంకు, శృతి యారగట్టి 362వ ర్యాంకు, యప్పలపల్లి సుష్మిత 384వ ర్యాంకు, సీహెచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి 426వ ర్యాంకు, బొల్లిపల్లి వినూత్న 462 ర్యాంకులతో సత్తా చాటారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇషితా కిశోర్ తొలి ర్యాంకు సాధించగా, తెలంగాణకు చెందిన ఉమా హారతి ఎన్ మూడో ర్యాంకు సాధించారు. మూడో ర్యాంకు సాధించిన నూకల ఉమా హారతి.. నారాయణపేట ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు కుమార్తె. ఉమా హారతి స్వస్థలం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గుంటూరుపల్లికి చెందిన శాఖమూరి శ్రీసాయి హర్షిత్ 40వ ర్యాంకు, జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతి రెడ్డి 132వ ర్యాంకు సాధించారు.మెయిన్స్‌లో అర్హత సాధించిన వారిని పర్సనాలిటీ టెస్టు కోసం ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు ఇంటర్వ్యూ చేసింది. ఫైల్‌గా 933 మందిని వేర్వేరు సర్వీసులకు ఎంపిక చేసింది. మొత్తం 345 మంది జనరల్ కోటాలో ర్యాంకులు సాధించారు. ఇక 99 మంది ఇచా కోటాలో, 263 మంది క్షఃఅ కోటాలో, 154 మంది ÷ూఅ కోటాలో, 72 మంది ÷ు కోటాలో 2022 సివిల్ సర్వీసులకు ఎంపికయ్యారు.

### ఆర్థిక విధానాల్లో లోటుపాట్లు

**మిశ్రమ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం**
**పేద,మధ్య తరగతికి గుదిబండగా టాక్స్**

**న్యూఢిల్లీ,మే23(సమసమాజం):** మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ఇందుకు అనుగుణంగా మన ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలను దొంగగల్లాగా చూసే విధానాలు పోవాలి. వారు రూపాయి దాచుకున్నా అను మానించే అడ్డమైన చర్యలు సరికాదు. దీనికితోడు ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అవసరాలకు గాను పొదు పును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థక రంగంపై సంస్కరణ లపై ఆలోచన చేయాలి. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. ఇకపోతే పైసాపైసా పొదుపు చేసుకుని బీమా కట్టినా దానిపైనా జివఎస్టీ వడ్డింపులు దారుణం కాక మరోటి కాదు. ఆరోగ్య బీమాపై జిఎస్టీ ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమని కోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధార పడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతు న్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరా ళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకుని రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడ తాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజారోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృశించిపోతోంది. రైతులు బలవ న్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యా లకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిథ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి.

# మనదంతా వసుదైక కుటుంబ నినాదం



(మొదటి పేజీ తరువాయి)ఇండియాలోనే జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ..పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడించారు. భారత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా చెప్పారు. కామన్ వెల్త్, కర్రీ, క్రికెట్ అనేవి భారత్ ఆస్ట్రేలియా దేశాలను కలుపుతున్నాయని.. ఎనర్జీ, ఎకానమీ, ఎడ్యుకేషన్ అనేది కూడా రెండు దేశాలను ఏకం చేస్తున్నాయని వివరించారు. భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని.. ఇది రెండు దేశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రపంచంలోని ఏ దేశం అయినా ఆపదలో ఉందీ అంటే మొదటగా స్పందించేది భారత్ మాత్రమేనన్నారాయన.అందుకే భారత్ ను విశ్వగురుగా గుర్తిస్తున్నారని స్పష్టం చేశారు త్వరలో బ్రిస్బేన్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. భారత్–ఆస్ట్రేలియా మధ్య విమాన సర్వీసులు కూడా పెంచుతామన్నారు. గత పదేళ్లలో భారత్ సాధించిన పురోగతి, భారతదేశ గొప్పదనాన్ని మోదీ ప్రవాసులకు వివరించారు. భారత ఆర్థికవ్యవస్థ వేగంగా ఎదుగుతోందని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని అంతా కోరుకుంటున్నారని ప్రధాని మోదీ తెలిపారు.వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మనదన్నారు. పాల ఉత్పత్తిలోనే భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఉందని మోదీ గుర్తు చేశారు. నైపుణ్యానికి భారత్‌లో కొదువలేదన్నారు. ఇంటర్నెట్ వినియోగం లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. మొబైల్ తయారీలోనూ భారత్ ది రెండో స్థానం అన్నారు. అనేక వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ భారత్ రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రపంచం అంతా ప్రశంసిస్తోద్నారు. భారత్ లోని ఫిన్ టెక్ విప్లవాన్ని ప్రపంచం మొత్తం చూస్తోందని మోదీ గుర్తు చేశారు. గడచిన 9ఏళ్లలో మిలియన్ల కొద్ది బ్యాంకు ఖాతాలను తెరిచామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని ప్రవాస భారతీయులకు గుర్తు చేశారు.భారత్‌లో ఫిన్ టెక్ విప్లవం వల్ల డైరక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ ఫర్ సాధ్యమయిందన్నారు. 2014లో తాను సిడ్నీ వచ్చినప్పుడు ఓ భారత ప్రధాని కోసం మీరు 28 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేదని వాగ్దానం చేశానన్నారు. దానికి తగ్గట్లాగనే ఇక్కడ తాను మరోసారి సిడ్నీలో ఉన్నాను అని అని ప్రధాన మంత్రిగుర్తు చేసుకున్నారు. సమీర్ పాండేను పర్రమట్ట లార్డ్ మేయర్ గా ఎన్నుకున్న విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు.హారిస్ పార్క్ పేరును లిటిల్ ఇండియాగా మార్చినందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు భారత్–ఆస్ట్రేలియా సంబంధాలను కామన్వెల్త్, క్రికెట్, కర్రీ అనే 3సీ ద్వారా నిర్వచించామని మోదీ గుర్తు చేశారు. ఆ తర్వాత కొందరు దీనిని 3డీ– డెమోక్రసీ, దయాస్పోరా లేదా దోస్తీ అని నిర్వచించారని చెప్పారు. ఎనర్జీ, ఎకానమీ, ఎడ్యుకేషన్ అనే 3ఈ తో సంబంధం ఉందని కొందరు అంటున్నారు. కేవలం దౌత్య సంబంధాల కారణంగానే భారత్, ఆస్ట్రేలియాల మధ్య పరస్పర విశ్వాసం, పరస్పర గౌరవం అభివృద్ధి చెందలేదని ..అసలు కారణం, నిజమైన శక్తి – ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయులందరూ' అని మోదీ వ్యాఖ్యానించినప్పుడు ఆడిటోరియం చప్పట్లతో దద్దరిల్లిపోయింది. మన జీవన శైలి భిన్నంగా ఉండవచ్చునని, కానీ ఇప్పుడు యోగా కూడా మనల్ని కలుపుతోందని ప్రధాని అన్నారు. క్రికెట్ కారణంగా చాలా కాలంగా కనెక్ట్ అయ్యాం. కానీ ఇప్పుడు టెన్నిస్, సినిమాలు కూడా మనల్ని కనెక్ట్ చేస్తున్నాయి. మేము వివిధ పద్ధతుల్లో ఆహారాన్ని తయారు చేయవచ్చు, కానీ మాస్టర్ చెఫ్ ఇప్పుడు మమ్మల్ని కలుపుతోందని టీవీ కార్యక్రమం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా..భారతదేశం స్పందిస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ ఇండియాలోనే జరిగిందని స్పష్టం చేశారు.పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడించారాయన. భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా ప్రవాస భారతీయులకు వివరించారు.

# కఫ్ సిరప్ ఎగుమతులపై ఆంక్షలే


**ప్రభుత్వ లాబ్‌లలో టెస్ట్ చేశాకే అనుమతి**
**స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం**



న్యూఢిల్లీ,మే23(ఆర్ఎన్ఎ): విదేశాల్లో మన నుంచి సరపరా అయిన కఫ్ సిరప్ ప్రాణాంతకంగా మారడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇకనుంచి టెస్ట్ చేసిన తరవాతనే ఎగుమతులకు అఉమతి ఇవ్వనుంది. ఈ క్రమంలో దగ్గు సిరప్ పై ఎగుమతిదారులకు కేంద్రం కీలక నిబంధనలు జారీ చేసింది. దగ్గు సిరప్‌ల ఎగుమతికి ప్రభుత్వ ల్యాబ్‌ల్లో అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నాణ్యతలపై ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ ల్యాబ్‌ల్లో తనిఖీ చేశాకే దగ్గు సిరప్ ఎగుమతులకు అనుమతి ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటనలో వెల్లడించింది. జూన్1వ తేదీ నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నట్లు తెలిపింది. దగ్గు సిరప్ ల ఎగుమతులు చేసే కంటే ముందు ప్రభుత్వ ల్యాబ్స్ 3వ పేజీలో...

# జర్నలిస్టు పృద్విరాజ్ హత్యకు చల్లమల్ల వ్యూహరచన !?

## సమసమాజం దిన పత్రిక సంపాదకునిపై కక్ష్యసాధింపు చర్యలు తగవు



- చల్లమల్లపై వరుస కథనాలు
- వాస్తవాలను ప్రచురించిన సమసమాజం యాజమాన్యంపై అక్కస్సు
- దాడులు చేస్తామంటూ అనుచరులతో బెదిరింపులు
- ఏ చిన్న హాని జరిగినా చల్లమల్ల కృష్ణారెడ్డి బాధ్యత వహించాలి : పృద్విరాజ్

**చల్లమల్లతో నాకు ప్రాణహాని ఉంది**

– పృద్విరాజ్, జర్నలిస్టు



గతంలో పొలిటికల్ పార్టీల నుంచి పదవులు పొందక పోయినా, ఆయా పార్టీల పెద్దల అండదండలతో కాంట్రాక్టులు పొందిన చల్లమల్లపై తన గత చరిత్ర ను వరుస కథనాలుగా ప్రచురించి నందుకు కక్షగట్టి దాడులు చేస్తామని తమ అనుచరులతో బెదిరింపులకు గురి చేస్తున్నారు. అంత టితో ఆగకుండా వ్యక్తిగతంగా సోష ల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తూ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తు న్నారు. ఇలాంటి దశ్చర్యలకు పాల్పడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డితో ప్రాణహాని ఉంది. ఎలాంటి హానీ కలిగినా చల్లమల్ల కృష్ణారెడ్డి బాధ్యత వహించాలి.

**హైదరాబాద్ డెస్క్, మే 24 (సమ సమాజం):** ప్రతిపక్షం, అధికార పక్షం అని చూడకుండా నాయకులపై, వారు అవలంభిస్తున్న తీరుపై వరుస కథనాలు రాస్తున్న సమసమాజం దిన పత్రిక యాజ మాన్యంపై కొందరు నాయకులు కక్ష్యగట్టారు. మునుగోడు నియోజకవర్గ ప్రాంతీయ పత్రికగా గుర్తింపు ఉన్న సమసమాజం పత్రిక గతంలో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున ఉప ఎన్నికలలో పోటీ చేసిన పాల్వాయి స్రవంతి పై పలు వార్తా కథనాలు రాశారు. అందులో భాగంగా చల్లమల్ల కృష్ణారెడ్డిపై పలు కథనాలను రాయడంతో వారి అనుచరులతో పరోక్ష వార్నింగ్‌లు ఇప్పిస్తున్నారు. అధికారంలోకి రాకముందే చల్లమల్ల కృష్ణారెడ్డి అనేక వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుండటంతో, సమ సమాజం దిన పత్రికలో ప్రచురించిన కొన్ని వార్తా కథనాల ద్వారా తన అసలు స్వరూపం ఏంటో బయ టపడింది. ఆ వార్తా కథనాలకు ఉలిక్కిపడ్డ చల్లమల్ల ఆగ్రహంతో ఊగిపోతూ సమసమాజం పత్రిక ఎడిటర్ పృద్విరాజ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వారి సన్ని హితులు చెబుతున్నారు. తమ వార్తలతో కంటిలో నలు సులా మారిన జర్నలిస్టు పృద్విరాజ్‌ను తుదిముటించే ందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జర్నలిస్టులు నాయకులపై అనేక వార్తా కథనాలు రాస్తారని అంతమాత్రాన దాడులకు పూనుకోవడం అప్రజాస్వామికమని జర్నలిస్టు నాయకులు, ప్రజా సంఘాలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మంత్రి తలసానితో బత్తిన కుటుంబం భేటీ

**చేప ప్రసాదం పంపిణీకి ముహుర్తం ఖరారు**
**జూన్ 9న మృగశిర కార్తె ప్రారంభంతో పంపిణీ**



హైదరాబాద్,మే23(ఆర్ఎన్ఎ): చేప ప్రసాదం పంపిణీకి ముహుర్తం ఖరారైంది. మూడేండ్ల తర్వాత చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బత్తిన కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా చేప పంపిణీ ప్రసాదంపై మంత్రి తలసానితో బత్తిన కుటుంబ సభ్యులు చర్చించారు. జూన్ 9న మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేయనున్నారు. ప్రతి ఏటా మృగశిర కార్తె సందర్భంగా అస్తమా బాధితులకు బత్తిన సోదరులు ఉచితంగా చేప ప్రసాదం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కరోనా కారణంగా చేప ప్రసాదం పంపిణీ గత మూడేండ్లుగా నిలిచిపోయింది. ఈ ఏడాది నుంచి చేప ప్రసాదం పంపిణీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో ఎప్పటిలాగే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిన సోదరులు ఉచితంగా చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు.చేప ప్రసాదం కోసం ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉబ్బసం వ్యాధి గ్రస్తులు హైదరాబాద్‌కు వస్తుంటారు. బత్తిన సోదరులు అందించే చేప ప్రసాదం కోసం జనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతారు. కరోనా తర్వాత తొలిసారి చేప ప్రసాదం పంపిణీ చేస్తుండటంతో ఈ సారి జనం భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.దాదాపు 170 ఏళ్ల నుంచి బత్తిన వంశస్తులు అస్తమా పేషెంట్ల కోసం నగరంలో చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. కానీ కరోనా వైరస్ వ్యాప్తితో మూడేళ్ల కిందట 2020లో తొలిసారి చేప ప్రసాదం పంపిణీకి బ్రేక్ పడింది. కరోనా వ్యాప్తి చెందుతున్న కారణంగా, కొవిడ్19 నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేప ప్రసాదం పంపిణీకి అనుమతి ఇవ్వలేదు.

# బెయిల్ కేసులో అవినాశ్‌కు దక్కని ఊరట

## హైకోర్టు వెకేషన్ బెంచ్‌కు వెళ్లాలని సూచన

## అరెస్ట్ చేయకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే23(ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మరోమారు తీవ్రనిరాశే ఎదురయ్యింది. ఆయన వేసిన బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. మే 25 వరకు రిలీఫ్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. మే 25న హైకోర్టు వెకేషన్ బెంచ్‌కు వెళ్లాలని సూచించింది. అదే రోజున విచారణ జరిపి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును సుప్రీం ఆదేశించింది. దీంతో అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై మే 25న హైకోర్టులో విచారణ జరగనుంది. మరోవైపు తన తల్లి అనారోగ్యంగా ఉన్నందున విచారణకు హాజరయ్యేందుకు తనకు ఈ నెల 27 వరకు గడువు కావాలంటూ అవినాష్ రెడ్డి సోమవారం రోజున సీబీఐ అధికారులకు మరో లేఖ రాశారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్‌పై ఎటూ తేల్చకుండా సుప్రీంకోర్టు నిరాశ కలిగించింది. అవినాశ్ ముందస్తు బెయిల్‌పై జోక్యానికి సుప్రీం నిరాకరించింది. హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. 25న హైకోర్టు వెకేషన్ బెంచ్ అవినాశ్ ముందస్తు బెయిల్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టు తెలిపింది. అంతవరకూ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా సీబీఐకి అదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తాను దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించేలా



తెలంగాణ హైకోర్టును ఆదేశించాలని కోరుతూ వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. తన తల్లికి అనారోగ్యం కారణంగా సీబీఐ విచారణకు వారం రోజుల పాటు మినహాయింపు ఇవ్వాలని కూడా అవినాశ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'వచ్చే నెల 6న తెలంగాణ హైకోర్టులో పిటిషన్ విచారణకు వచ్చేవరకు అరెస్టు చేయకుండా ఆదేశించండి. లేదంటే ఈ నెల 25న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారించాలని ఆదేశించి అప్పటి వరకు అరెస్టు చేయొద్దని ఉత్తర్వులివ్వండి' అని అభ్యర్థించారు. ఈ హత్య కేసు దర్యాప్తును ట్రయల్ కోర్టు పర్యవేక్షించవచ్చా.. లేదా? అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని వివేకా కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి దాఖలు చేసిన అప్లికేషన్‌ను ఆయన దరఖాస్తుతో కోర్టు జత చేసింది. ఈ రెండింటినీ కలిపి మంగళవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పీఎస్ నరసింహతో కూడిన వెకేషన్ ధర్మాసనం ఎదుట 36వ విచారణ కేసుగా సుప్రీంకోర్టు రిజిస్ట్రీ చేర్చింది. సోమవారం అవినాశ్‌రెడ్డి అప్లికేషన్‌ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఆయన తరఫున న్యాయవాదులు ప్రస్తావించారు. మంగళవారం నాటి కేసుల జాబితాలో ఈ అప్లికేషన్‌ను చేర్చాలని సీనియర్ న్యాయవాది వి.గిరి విజ్ఞప్తి చేశారు. 'మెన్షనింగ్ కార్యాలయానికి మీ న్యాయవాదిని పంపించి కేసును ప్రస్తావించమని చెప్పండి. సాధ్యమైతే మంగళవారం విచారణ జరుపుతాం' అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ఆయనకు సూచించారు. దీంతో ఈరోజు విచారణ జరిపారు.

# ఎస్సీ విద్యార్థుల కోసం విశాఖలో నీట్ జేఈఈ శిక్షణా కేంద్రం

### మెరుగైన ఫలితాల కోసం 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలు

### ఎస్సీ గురుకుల సమీక్షలో మంత్రి నాగార్జున స్పష్టీకరణ

అమరావతి,మే23(ఆర్ఎన్ఎ):రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థుల కోసం ప్రస్తుతం ఉన్న నీట్, జేఈఈ శిక్షణా కేంద్రాలు కాకుండా అదనంగా మరో శిక్షణా కేంద్రాన్ని విశాఖ జిల్లాలోని మధురవాడలో ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఎస్సీ గురుకుల విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించేందుకు వీలుగా 56 అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ల సమీక్షా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ బాలుర కోసం అడవి తక్కెళ్లపాడు (గుంటూరు జిల్లా), చిన్నటేకూరు (కర్నూలు జిల్లా) లోనూ, బాలికల కోసం ఈడ్పుగల్లు (కృష్ణాజిల్లా) లోనూ నీట్, జేఈఈ శిక్షణా కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ శిక్షణా కేంద్రాలకు ఉన్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని బాలికల కోసం మరో శిక్షణా కేంద్రాన్ని మధురవాడలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ శిక్షణా కేంద్రంలో 160 మంది బాలికలకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఎస్సీ గురుకులాలు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర సగటును మించి ఫలితాలను సాధించాయని ప్రస్తావించారు. గురుకులాల విద్యార్థులు పదో తరగతిలో 80.38శాతం, ఇంటర్మీడియట్ లో 74.13 శాతం ఫలితాలను సాధించారని చెప్పారు. అయితే పదో తరగతి ఫలితాల్లో ఒక జిల్లా వెనుకబడిందని, ఆ జిల్లాలో రాష్ట్ర సగటు కంటే తక్కువగా 71? శాతం ఫలితాలు మాత్రమే వచ్చాయని తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ లో 63.19? శాతం ఫలితాలు మాత్రమే రాగా నాలుగు జిల్లాలు ఫలితాల సాధనలో వెనుకబడ్డాయని వివరించారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల్లో 1400 మంది సింగిల్ సబ్జెక్ట్ లో ఫెయిల్ అయిన వారు ఉన్నారని, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా రాష్ట్ర వ్యాప్తంగా 56 అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సింగిల్ సబ్జెక్ట్ లో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ పాస్ అయితే ఇంటర్ పాస్ ఫలితాలు 80శాతం దాటిపోతాయన్నారు. డీసీఓలు తమ జిల్లాల పరిధిలో తక్కువ ఫలితాలు వచ్చిన పాఠశాలలకు వెళ్లి వాటిలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురుకులాల్లో విద్యార్థుల రోజువారీ హాజరును ప్రతిబింబిస్తూ డైలీ సిటుయేషన్ రిపోర్ట్ (డీఎస్ఆర్) ను ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలని, తద్వారా విద్యార్థులు అనుమతి లేకుండా బయటికి వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశం లేకుండా చూడాలని కోరారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచిన రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందించే విధంగా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని నాగార్జున ఆదేశించారు. కాగా గురుకులాల్లో అడ్మిషన్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 5వ తరగతిలో 14940 సీట్లు ఉండగా వీటిలో తొలి విడతగా 13881 మందిని ఎంపిక చేసామన్నారు. జూనియర్ ఇంటర్ లో 13520 సీట్లు ఉండగా వీటిలో 13180 సీట్లకు తొలి విడతలోనే విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. అలాగే 5 నుంచి 9వ తరగతిలో మిగిలిపోయిన మరో 1450 సీట్లను కూడా ఆయా జిల్లాల స్థాయిలోనే భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా మిగిలిపోకుండా చూసుకోవాలని నాగార్జున అధికారులను కోరారు. వివిధ స్థాయిల్లో ఉన్న టీచర్లు, ప్రిన్సిపాళ్ల కు సంబంధించిన పదోన్నతుల ప్రక్రియను కూడా విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోపుగా పూర్తి చేయాలని కూడా మంత్రి ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ కు ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడకు వెళ్లి చేరాల్సిందేనని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో సోషియల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్.పావనమూర్తి, సంయుక్త కార్యదర్శి శివరావు, ఏఎంఓ ఎన్. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# 27న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ భేటీ

## సమావేశానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి జగన్

## చర్చించనున్న అంశాలపై అధికారులతో సమీక్షించిన సిఎం

అమరావతి,మే23(ఆర్ఎన్ఎ): నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా సిఎం జగన్ కీలక ఆదేశాలు ఇచ్చారు. నీతి ఆయోగ్ సమావేశంలో వివిధ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు, కేంద్రం నుంచి సహాయాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు,పెట్టబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళాసాధికారత, ఆరోగ్యం,పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి, గతి శక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై నీతిఆయోగ్ పాలక మండలి చర్చించనున్నది. కీలక రంగాలకు సంబంధించి కొన్ని సూచనలను కూడా రాష్ట్రంతరఫున చేయనున్నది. ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చరిత్రాత్మక మార్పులను నీతి ఆయోగ్ వేదికపై వివరించనున్నారు. ఫ్యామిలీ డాక్టర్, ఎన్‌సీడీఎస్‌ల నియంత్రణ, ఆరోగ్యశ్రీ, ఆస్పత్రుల్లో నాడు-నేడు, తల్లులు, పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బంది నియామకం.. తదితర అంశాలను వివరించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం104 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వివరించ నున్నారు. పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్‌ల మధ్య అనుసంధానం ద్వారా కార్యక్రమం ఎలా విజయవంతంగా సాగుతుందో వివరించనున్న రాష్ట్ర ప్రభుత్వం. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్, రెండూ ఉన్న వారిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. వీరికి వైద్యం అందించడం, ఫాలో అప్ చేయడం అన్నది చాలా ముఖ్యమన్న సీఎం.రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న బోధనాసుపత్రులు, కొత్తగా నిర్మించనున్న బోధనాసుపత్రుల్లోనూ తప్పనిసరిగా క్యాన్సర్‌కు సంబంధించిన ల్యాబ్‌లు, కాథ్ ల్యాబ్స్ తప్పనిసరిగా పెట్టాలని సీఎం సూచించారు..ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య డేటా సమ్మిళితం చేసే అంశంపై సమావేశంలో చర్చించారు. మహిళా శిశుసంక్షేమశాఖ, వైద్యఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఈ మూడు విభాగాలు కలిసి డేటాను సమ్మిళితం చేయాలన్నారు. తల్లిగర్భం దాల్చి, కాన్పు పూర్తి అయిన తర్వాత శిశువుకు ఆధార్ నెంబరు కేటాయింపు జరిగేలా చూడాలన్న సీఎం.ఆ తర్వాత పిల్లలకు పౌష్టికాహారం అందించడం దగ్గర నుంచి, అంగన్వాడీల్లో చేరిక, తర్వాత స్కూల్లో చేరిక వరకూ వారిని ట్రాక్ చేయడానికి సులభతరం అవుతుందని సీఎం అన్నారు. .పిల్లల ఆరోగ్యం, వ్యాక్సినేషన్, చదువులు తదితర అంశాలన్నింటినీ కూడా ట్రాక్ చేయడం కూడా సులభతరం అవుతుందన్న సీఎం. మహిళా సాధికారిత కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించనున్నది. బహుళజాతి కంపెనీలతో కలిసి చేసిన చేయూత పథకాన్ని వివరించనున్న రాష్ట్రం.ఆయా కుటుంబాల్లో జీవన ప్రమాణాలు పెరిగేందుకు ఏరకంగా పథకం ఉపయోగపడిందో, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు ఎలా తోడ్పాటు నందించిందో వివరించనున్న రాష్ట్రం. మహిళా సాధికారిత దిశలో చేయతతోపాటు, ఆసరా, సున్నా వడ్డీ రుణాల పాత్రను వివరించనున్న రాష్ట్రం.దిశ కింద చేపట్టిన కార్యక్రమాలనూ వివరించనున్న రాష్ట్రం.దాదాపు 30వేలకుపైగా ఇంటర్‌వెన్షన్స్ జరిగిన విషయాన్ని హైలెట్ చేయనున్న రాష్ట్రం.స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో కార్యక్రమాల వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్న సీఎం.నియోజకవర్గానికి ఒక హబ్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవలన్న సీఎం.ప్రతి జిల్లాకేంద్రంలో కూడా ఒక స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్న సీఎం,అదివరకే డిగ్రీలు సాధించిన వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ స్కిల్ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు. యోజకవర్గాలలో హబ్స్, జిల్లాల వారీగా సెంటర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల రూపకల్పనకు ఒక యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేందుకు ఈ కోర్సులను సంబంధిత యూనివర్శిటీ ద్వారా తయారు చేయించాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు గతంలో అవినీతమయం అయ్యాయని, సీఎంప్రభుత్వం



సొమ్ము రూ.371 కోట్లను దోచుకున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులకు ఆస్కారం ఉండకూడదన్నారు. నిధుల వినియోగంలో జవాబుదారీతనం ఉండాలి ప్రభుత్వ రంగంలో స్కిల్ కాలేజీలు, వీటికి సంబంధించి ప్రభుత్వం అమలు చేయనున్న ప్రణాళికతో.. మంచి వ్యవస్థలు ఏర్పడతాయి:నిరంతరాయంగా పిల్లలకు నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. ఎంఎస్ఎంఈలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయాన్ని, మద్దతును నీతి ఆయోగ్ సమావేశంలో వివరించనున్నట్లు జగన్ వెల్లడించారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో కొనసాగుతున్న పనులను వివరించనున్నారు. 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్‌ల్యాండింగ్ సెంటర్లతోనూ తీర ప్రాంతంలో గణనీయంగా పెరగనున్న మౌలిక సదుపాయాలు అంశాన్ని వివరించనున్నారు. కడప, కర్నూలు ఎయిర్‌పోర్టులకు నిధులు పూర్తిస్థాయిలో వెచ్చించి వాటిని సంపూర్ణ వినియోగంలోకి తీసుకొచ్చిన అంశాన్ని వివరించనున్నారు. కొత్తగా నిర్మిస్తున్న భోగాపురం ఎయిర్‌పోర్టు అంశాన్నీ ప్రస్తావించనున్నట్టుల తెలిపారు. .నెల్లూరు సమీపంలోని తెట్టువద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం ముందుకుసాగాలన్న సీఎం,పరిశ్రమల నుంచి క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. వారితో నిరంతరం మాట్లాడుతూ ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. .బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్క్‌ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయాలన్నారు.


# కఫ్ సిరప్ ఎగుమతులపై ఆంక్షలే

(రెండవ పేజీ తరువాయి)వాటిని పరీక్ష చేయాలి. ఆ తర్వాత వారు అందించే ధృవీకరణ పత్రాన్ని అధికారులకు చూపించాలని కేంద్రం నిబంధన విధించింది. ప్రస్తుతం ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్, ఆర్‌డీటీఎల్ ? చండీఘర్, సెంట్రల్ డ్రగ్స్ ల్యాబ్ , కోల్‌కతా, సెంట్రల్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ,చెన్నై, హైదరాబాద్, ముంబై, ఆర్‌డీటీఎల్ గువహటితో పాటు రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన ఎన్ఏబీఎల్ వంటి ల్యాబ్‌ల్లో దగ్గు సిరప్‌లను పరీక్షించేందుకు అవకాశం కల్పించారు. 2022 లో గాంబియా,ఇండోనేషియా, ఉజ్బెకిస్థాన్ వంటి దేశాల్లో భారత్ లో తయారైన దగ్గు మందు తీసుకుని పదుల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసిన డబ్ల్యూహెచ్ వో.. ఈ ఘటనపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఇండియన్ గవర్నమెంట్ కూడా చర్యలకు ఉపక్రమించింది.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటులో నిర్లక్ష్యం

### నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు

### విశాఖ ఉక్కు అమ్మడం దారుణం



విశాఖపట్టణం,మే23(ఆర్ఎన్ఎ): దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించిన కేంద్రం తీరు నిరుద్యోగులను వంచించేలా ఉంది. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ 2014 డిసెంబర్‌లో ఇచ్చిన నివేదికను 2018 జూన్ 13న సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంలోనే కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ ఈ ఏడాది సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయినా సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో 2017 డిసెంబర్‌నాటి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురించి మాత్రమే పేర్కొనడం వాస్తవాన్ని కప్పిపుచ్చడానికే అన్నది గమనించాలి. ఇలాంటి విషయాల్లో నాలుగేళ్లుగా కాలయాపన చేసి చివరి సంవత్సరం చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించగానే కేంద ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపడమే. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడుతూనేవుంది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనకు చేపట్టవలసిన చట్ట సవరణను ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు. అలాగే విశ్వాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి. అక్కడ మరిన్ని ఉద్యోగాల కల్పన చేసి, ఉక్కు గనులను కేటాయించాలి. ఎందరో త్యాగ ఫలితంగా ఏర్పడ్డ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మడా దారుణం కాక మరోటికాదు.



# ప్లే ఆఫ్స్‌లో సురేశ్ రైనా టాప్

## సెకండ్ ప్లేస్‌లో ధోనీ

న్యూఢిల్లీ,మే23(సమసమాజం): ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ఈ లీగ్ మొదలైంది..! అప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 15 సీజన్‌లు పూర్తయ్యాయి..! ప్రస్తుతం కొనసాగుతున్నది 16వ సీజన్.! మరో ఐదు రోజుల్లో ఈ సీజన్ కూడా ముగియబోతున్నది..! ఈ సీజన్‌లో ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి..! టీమ్ టోటల్స్ పరంగా, సెంచరీల సంఖ్యపరంగా, సిక్సర్‌లు, బౌండరీల సంఖ్యపరంగా ఇలా లెక్కలేనన్ని రికార్డులు ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదయ్యాయి. ఇప్పటివరకు అన్ని సీజన్‌ల ప్లే ఆఫ్‌లలో కలిపి అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ ఎవరనే ప్రశ్న తలెత్తింది. గణాంకాలను పరిశీలిస్తే మాజీ ఆల్‌రౌండర్ సురేశ్ రైనా పేరిట ఆ రికార్డు ఉంది. ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లో మొత్తం 24 ఇన్నింగ్స్ ఆడిన సురేశ్ రైనా 714 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఆ తర్వాత 21 ఇన్నింగ్స్ ఆడి 522 పరుగులతో అ÷ూఐ కెప్టెన్ ఎంఎస్ ధోని రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ సీజన్ ప్లే ఆఫ్స్‌లో భారీ స్కోర్‌లు సాధిస్తే ధోని టాప్ ప్లేస్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. ఇక వీరి తర్వాత షేన్ వాట్సన్ 12 ఇన్నింగ్స్‌లో 389 పరుగులు, మైఖేల్ హస్సీ 11 ఇన్నింగ్స్‌లో 388 పరుగులు, ఫాఫ్ డూప్లెసిస్ 14 ఇన్నింగ్స్‌లో 373 పరుగులతో వరుసగా 3, 4, 5వ స్థానాల్లో ఉన్నారు.



# రెజ్లర్స్‌లను మంధరతో పోల్చిన బ్రిజ్‌భూషణ్

## తనను రాముడితో పోల్చుకున్న బిజెపి ఎంపి

న్యూఢిల్లీ,మే23(సమసమాజం): భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడ్డారు. మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేయగా.. ఇప్పటికే ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా ఢిల్లీలో రెజ్లర్లు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో బ్రిజ్ భూషణ్ మహిళా రెజర్లను



మంధరతో పోలుస్తూ వివాదాస్పద వ్యా ఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా తనను తాను శ్రీ రాముడితో పోల్చుకు న్నారు. తన పార్లమెంటరీ నియోజ కవర్గం గోండాలోని ధనైగం జ్ బంధేలో జరిగిన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంధర.. శ్రీరాముడిని 14 సంవత్సరాల పాటు వనవాసానికి పంపిందని, కానీ.. రాముడు అజ్ఞాతవాసానికి వెళ్లకపోతే చాలా విషయాలు అసంపూర్ణంగా ఉండిపోయేవి అన్నాడు. రాముడు ఎప్పుడూ కేవత్ (గుహుడు)ని కలిసేవాడు కాదని, శబరి ఇచ్చిన ఎంగిలి పండ్లను తినేవాడు కాదని, హనుమంతుడు, సుగ్రీవులతో స్నేహం చేయలేక పోయావాడని.. చివరకు దుష్టుడైన రావణుడి అంతం ఎలా జరిగేది? అన్నారు. దైవం తన కోసం వేరే పనని అప్పగించాడని భావిస్తున్నానన్నాడు. ఇదిలా ఉండగా.. నార్కో టెస్ట్ డిమాండ్‌పై స్పందిస్తూ దానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే, రెజ్లర్లు సైతం సిద్ధంగా ఉండాలని బ్రిజ్ భూషణ్ డిమాండ్ చేశారు. దీనికి రెజ్లర్లు స్పందిస్తూ నార్కో టెస్ట్‌కు తాము సిద్ధమేనని స్పష్టం చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చైర్మన్‌ను అరెస్టు చేసే వరకు తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఈసారి కప్పు ఓడిపోతాం

## డూప్లెసిస్ పాత వీడియో వైరల్

బెంగళూరు,మే23(సమసమాజం): ఐపీఎల్ 2023 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిష్క్రమించడం చాలా మందికి బాధ కలిగించింది. ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఆ టీమ్ ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేదు. 16 సీజన్లలో కేవలం మూడు సార్లు మాత్రమే ఫైనల్ చేరింది. ఈ సారి ఎలాగైనా కప్ సాధించలనే పట్టుదలతో ఆర్సీబీ టీమ్ బరిలోకి దిగింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించడంతో తప్పక గెలుస్తుందని అభిమానులు భావించారు. అయితే శుభ్‌మన్ గిల్ సూపర్ సెంచరీతో వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఈ ఏడాది కూడా టైటిల్ గెలవకుండా ఆర్సీబీ వెనుదిరిగిన నేపథ్యంలో ఆ టీమ్‌కు సంబంధించిన పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆర్సీబీ టీమ్ కెప్టెన్ డుప్లెసిస్ , ఆటగాడు విరాట్ కోహ్లీ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో తమ టీమ్ స్లోగన్ అయిన 'ఈ సాల కప్ నమ్దే' (ఈ సారి కప్ మనదే) అని డుప్లెసి చెప్పాల్సి ఉండగా.. 'ఈ సాల కప్ నహీ' (ఈ ఏడాది కప్ లేదు) అని చెప్పాడు. పక్కనే ఉన్న కోహ్లీ డుప్లెసి చెప్పిన మాటలను నవ్వుతూ సరి చేశాడు. ఆ తర్వాత కోహ్లీ కొద్ది సేపు నవ్వుకున్నాడు. ఆర్సీబీ ఓడిపోవడంతో ఈ పాత వీడియో ప్రస్తుతం మళ్లీ ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ వీడియోను కోహ్లీ ఫ్యాన్స్‌కు ట్యాగ్ చేస్తూ చాలా మంది ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆర్సీబీ టైటిల్ గెలవదని కెప్టెన్ డుప్లెసికి ముందే తెలుసని కామెంట్లు చేస్తున్నారు.

---




# ఆరాఆర్ఆర్ చిత్రంలె బ్రిటిష్ట గవర్నర్ పాత్ర

## ఐరిష్ నటుడు రే స్టీవెన్సన్ (58)కన్ను మూత

### తీవ్రదిగ్భ్రాంతికి గురైన దర్శకుడు రాజమౌళి

ఎస్ఎస్.రాజమౌళిదర్శకత్వంలో ప్యాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో బ్రిటీష్ గవర్నర్ స్కాట్‌గా నటించిన ఐరిష్ నటుడు రే స్టీవెన్సన్ (58)కన్ను మూశారు. ఈ విషయాన్ని తొలుత 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో కేథరిన్ బక్స్‌టన్ పాత్ర పోషించిన అలిసన్ డూడీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపారు. అయితే రే అకాల మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది. 'షాకింగ్ న్యూస్ ఇది. ఈ వార్తను నమ్మలేకపోతున్నా. రే స్టీవెన్సన్ సెట్‌లో ఉంటే ఎనర్జీ, ఉత్తేజం ఉండేది. అతనితో పని ఎంతో ఆహ్లాదంగా ఉండేది. ఆయనకు ఆత్మకు శాంతి కలగాలి. కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని ట్వీట్ చేశారు రాజమౌళి. ఆయన మరణ వార్త తెలుసుకున్న వెంటనే ప్రపంచవ్యాప్తంగా రే అభిమానులు షాక్‌కి గురయ్యారు.



# సమయం రానీయండి...

## అతడెవరో బయటపెట్టేస్తాను: నటి కీర్తిసురేశ్

నటి కీర్తి సురేష్‌ఈమధ్య సాంఘీక మాధ్యమంలో బాగా వైరల్ అవుతోంది. అదే ఆమె పెళ్లి గురించిన వార్తలు, ఎవరో బిజినెస్ మ్యాన్ ని పెళ్లిచేసుకోబోతోందని వార్తలు బాగా వైరల్ అయ్యాయి. ఆమె తన సాంఘికమాధ్యమంలో క్లోజ్ గా వున్న ఒక అబ్బాయితో ఫోటోస్ షేర్ చెయ్యడం, వాళ్లిద్దరూ ఒకేలాంటి అవుట్ ÷ట్స్ వేసుకోవడం, ఇవన్నీ చూసి, ఆమె పెళ్లి చేసుకుంటోంది అన్న వార్త వైరల్ అయింది. అదీ కాకుండా అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు కూడా కీర్తి చెప్పడంతో నెటిజన్స్ అతనే అని ఫిక్స్ కూడా అయిపోయారు.కీర్తి సురేష్ తెలుగు సినిమా 'దసరా' పెద్ద విజయం సాధించింది. ఇందులో ఆమె నాని పక్కన కథానాయకురాలిగా నటించింది. అదీ కాకుండా, తెలంగాణ యాస ఈ సినిమాలో మాట్లాడింది, తానే డబ్బింగ్ కూడా చెప్పుకుంది. కీర్తి సురేష్ కి చాలా కాలం తరువాత ఈ 'దసరా' రూపంలో ఒక హిట్ వచ్చింది. అయితే ఈ పెళ్లివార్తల మీద కీర్తి సురేష్ స్పందించింది. అనవసరంగా తన స్నేహితుడిని ఇందులోకి లాగవలసిన అవసరం లేదు, అని చెప్పింది. నాకు ఎప్పుడు కావాలంటే అప్పుడు అసలు మిస్టరీ మ్యాన్‌ని బయటపెడతాను, మీరందరూ అప్పటి వరకు చిల్ పిల్ వేసుకోండి, అని అన్నిటికీ సమాధానం చెప్పింది కీర్తి సురేష్. దీనిని బట్టి కీర్తి సురేష్ జీవితం లో ఒక మిస్టరీ మ్యాన్ వున్నాడని అనుకోవచ్చా!

# ఊర్వశి రౌటేలా హాట్ ఫోటో షూట్స్

## కేన్స్ ఫెస్టివల్‌లో హంగామా

కొంత మంది నటనతో మంచి గుర్తింపు దక్కించుకుంటారు.. కొందరు వివాదాల వల్ల గుర్తింపు దక్కించుకుంటారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో హాట్ ఫోటోల వల్ల కూడా గుర్తింపు దక్కించుకుంటూ ఉన్నారు. హాట్ ఫోటో షూట్స్ షేర్ చేసినంత మాత్రాన అంతా కూడా పాపులర్ అవుతారా అంటే కచ్చితంగా కారు అనే సమాధానం వస్తుంది. కానీ హాట్ బ్యూటీ ఊర్వశి రౌటేలా హాట్ ఫోటో షూట్స్ తో పాటు విభిన్నమైన డ్రెస్ లు ధరించడం వల్ల మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ తో ఈ అమ్మడు ఏకంగా ఫ్రాన్స్ లో ప్రస్తుతం జరుగుతున్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో పాల్గొనే అవకాశం ను దక్కించుకుంది. సాధారణంగానే తన అందంతో.. తన విభిన్నమైన ఔట్ ఫిట్ తో అలరిస్తూ ఉండే ఊర్వశి రౌతేలా ఈసారి అంతకు మించి అంటూ కేన్స్ లో హొళయలు పోతోంది. ఈ అమ్మడు చేస్తున్న హంగామాకు అంతర్జాతీయ స్థాయి మీడియా వారు మరియు సినీ వర్గాల వారు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అలాగే చూస్తూ ఉండిపోతున్నారు. కేన్స్ రెడ్ కార్పెట్ పై వరుసగా నాలుగు సార్లు హొళయలు ఒలికించిన ఈ అమ్మడు మొదటి సారి పింక్ కలర్ గౌన్ తో కన్నుల విందు చేసింది. ఆ తర్వాత వైట్ అండ్ బ్లూ కలర్ గౌన్ లో కనిపించి ఆకట్టుకుంది. ఈసారి గ్రీన్ కలర్ ఫీదర్ డ్రెస్సులో ఈ అమ్మడు రెడ్ కార్పెట్ పై కనిపించి అలరించింది. ఫీనిక్స్ పక్షిలా డ్రెస్ ను ధరించిన ఊర్వశి సర్ ప్రైజ్ చేసింది.రెక్కల ఆకారంలో ఉన్న ఒక విభిన్నమైన ఔట్ ఫిట్ ను ధరించిన ఈ అమ్మడి గురించి సోషల్ మీడియాలో ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ అమ్మడి యొక్క ఔట్ ఫిట్ ను కొందరు ప్రశంసిస్తూ ఉంటే మరి కొందరు మాత్రం ఇదెక్కడి అవతారం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నెక్ కి ఏమీ లేకుండా.. చెవులకు విభిన్నమైన ఇయర్ రింగ్స్ ను ధరించి నెత్తిన కూడా గ్రీన్ కలర్ ఫెదర్ క్యాప్ ను ధరించిన ఊర్వశి రౌతేలా మీడియా కెమెరా మెన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇటీవల చిరంజీవి చిత్రం వాల్తేరు వీరయ్య చిత్రంలోని ఐటం సాంగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించిన విషయం తెల్సిందే.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in